రాష్ట్రంలో కూటమి ప్రభంజనాన్ని ఏ శక్తి అడ్డుకోలేదు : పల్లా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - గాజువాక : రాష్ట్రంలో జూన్ 13వ తేదీ వైసిపి అంతానికి ప్రజల ముహూర్తం పెట్టారని కోటమీ ప్రభంజనాన్ని ఏ శక్తి అడ్డుకోలేదని గాజువాక నియోజవర్గ కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అన్నారు. 76 అమరావతి నగర్ లో రెసిడెన్షియల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎంపీగా శ్రీ భరత్ కు ఎమ్మెల్యేగా పల్లా శ్రీనివాస్ గారికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో 76 వార్డ్ కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు. అమరావతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అచ్యుత్ రావు, అమరావతి పార్క్ డెవలప్మెంట్ అధ్యక్షులు కృష్ణారావు, సెక్రటరీ రమేష్, 76వ వార్డు జనసేన ముమ్మనమురళి, 73వ డించార్జ్ జనసేన రౌతు గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ శాతం పెంచండి...సమర్థులను ఎన్నుకోండి

జై భారత్ పార్టీ అభ్యర్థి వివి.లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విద్యావంతులందరూ ఈనెల 13న జరగనున్న పోలింగ్ రోజున అశ్రద్ధ చేయకుండా, ఓటింగ్ లో పాల్గొని ఓటింగ్ శాతం పెంచాలని, జై భారత్ పార్టీ అధ్యక్షుడు విశాఖ ఉత్తర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి జేడీ లక్ష్మీనారాయణ పిలుపు ఇచ్చారు. శనివారం ఉదయం ఈనాడు రైతు బజార్ దగ్గర ఉన్న ఆక్సిజన్ టవర్స్ లో తమ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ విద్యావంతులు ఎక్కువగా ఓటింగ్ కు దూరంగా ఉంటున్నారని, పట్టణాల్లో ఓటింగ్ శాతం గ్రామాల కంటే చాలా తక్కువగా ఉంటుందని, ఇది ఆందోళన కలిగించే విషయం అన్నారు. పట్టణాలలో ఉద్యోగస్తులు ఎలక్షన్ రోజున సెలవు ఉంటుందని కాబట్టి బద్దకించి బయటకు రాకపోవడం లేదా సొంత పనులు చూసుకుంటూ ఓటు వేయడం లేదు. అందువల్ల అసమర్థులు అందలం ఎక్కుతున్నారు. వారికి రాజ్యాంగం పైన కానీ, అభివృద్ధి పైన కానీ, అవగాహన లేకపోవడం వలన అభివృద్ధి కుంటుపడి రాష్ట్రం అప్పుల పాలయ్యింది. కాబట్టి విద్యావంతలందరూ ఓటింగ్ లో పాల్గొని సమర్థులైన వారిని ఎన్నుకుని చట్టసభలకు పంపించాలని ఆయన పిలుపు నిచ్చారు. తాను జై భారత్ పార్టీ తరఫున విశాఖఉత్తర నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తన గుర్తు అయిన 'టార్చ్ లైట్' గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే విశాఖ నార్త్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి అన్ని సమస్యలు పరిష్కరించి రాష్ట్రంలోనే ఉత్తమ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆక్సిజన్ టవర్స్ లో నివాసం ఉంటున్న అపార్ట్మెంట్ వాసులందరూ మిమ్మల్ని అసెంబ్లీకి పంపే బాధ్యత మాది నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయవలసిన బాధ్యత మీది అంటూ తమ సమస్యలు ఆయనకు వివరిస్తూ రైతు బజార్ లో మిగిలిపోయిన కూరగాయల వ్యర్థాలను ప్రక్క సందులో రోడ్డుమీద వేయడం వలన తమ రాకపోకలకు చాలా ఇబ్బంది కలుగుతుందని వాసన భరాయించలేకపోతున్నాం మున్సిపాలిటీ వాళ్లకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకొనే నాథుడే లేరు మీరు గెలిచిన వెంటనే తమ సమస్య పరిష్కరించాలని వారు కోరారు. అందుకు జేడీ స్పందిస్తూ మీ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొని దానిని అమలు చేస్తానని హామీ ఇచ్చారు.

ఈవీఎంల ప్రక్రియను పరిశీలించిన రాష్ట్ర సీఈఓ ముకేశ్ కుమార్ మీనా

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఆంధ్రా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ వద్ద శనివారం జరిగిన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా పరిశీలించారు. కమిషనింగ్ ప్రక్రియ ఇతర అంశాల గురించి సి.ఈ.వో.కి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున వివరించారు. లిస్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలు, ఫెసిలిటేషన్ కేంద్రాల వివరాలను తెలుపుతూ జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన సైన్ బోర్డులను పరిశీలించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా సంతృప్తి వ్యక్తం చేశారు.కార్రక్రమంలో జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

బూత్ కమిటీ సభ్యులకు పలు సూచనలు సలహాలు

మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం

విశాలాంధ్ర - అనందపురం : ఆనందపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యులకు రానున్న ఎన్నికల గురించి ఎలా పని చేయాలి అనే దానిపై పలు సూచనలు సలహాలు చేశారు అందులో భాగంగా జగన్మోహన్ రెడ్డి ఈ 5 సంవత్సరాల కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి వెళ్లి ప్రతి ఓటర్ కి తెలిసే విధంగా మండలం లో ఉన్న 57 పోలింగ్ బూత్ లకు సంబంధించి ఒక్కొక్క బూత్ కి నలు గురు చొప్పున భాద్యత తీసుకొని ఇంటింటికి తిరిగి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంక్షేమం అభివృద్ధి గురించి రేపు 13న జరగబోయే ఎన్ని కల్లో అసెంబ్లీ పార్లమెంట్ అభ్య ర్థులకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలి పారు. ఈ సమావేశంలో పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, వైసిపి నాయకులు షినగం దామోదర్ రావు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రధాన ఎన్నికల అధికారికి ఘనస్వాగతం

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ ఒక్కరోజు పర్యటనలో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్ని కల అధికారి ముకేశ్ కుమార్ మీనా శనివారం ఉదయం విశాఖపట్టణం నగరానికి చేరు కున్నారు. విమాన మార్గం ద్వారా విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, రెవెన్యూ, పోలీసు అధికారులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. కాసేపు అక్కడ వేచి ఉన్న ఆయన ఆంధ్రా యూనివర్శిటీలోని స్ట్రాంగ్ రూమ్ ల వద్ద జరిగే ఈవీఎంల కమిషనింగ్, ఇతర ప్రక్రియలను పరిశీలించే నిమిత్తం అక్కడకు చేరుకున్నారు.

స్వర్గీయ యెల్లేటి రామరావు 19వ వర్ధంతి కార్యక్రమం

విశాలాంధ్ర - పెదగంట్యాడ : భారత కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు, ఉక్కు నిర్వశిత ఉద్యమ కర్త, గాజువాక మున్సిపల్టీ మాజీ కౌన్సిలర్ స్వర్గీయ యెల్లేటి రామ రావు గారి 19 వ వర్థంతి కార్యక్రమం పెదగంట్యాడ సిపిఐ భవనంలో ఆది వారం ఉదయం 9 గంటలకు జరపా సున్నామని పెదగంట్యాడ సిపిఐ కార్యదర్శి, స్టీల్ ఏఐటీయూసీ నాయకులు కామ్రేడ్ యేల్లేటి శ్రీనివాస రావు పత్రికముకంగా తెలిపారు.

గంటాకు మంట పుట్టిస్తున్న వాలంటీర్ల రాజీనామాలు

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభ మండలంలో రోజు రోజుకు పెరుగుతున్న వాలంటీర్ రాజీనామాలు .తాజాగా పాండ్రంగి పంచాయతీలో సుమారు ఎనిమిది మంది వాలంటీర్లు శనివారం రాజీనామా చేశారు .దీంతో మండలంలోని మొత్తం 172 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు . ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ టిడిపి కూటమి నాయకులు మమ్మల్ని ప్రత్యక్షంగా పరోక్షంగా చాలా ఇబ్బందులు గురి చేశారని చివరకు అవ్వ తాతలకు పెన్షన్లకు ఇవ్వడానికి కూడా అభ్యంతరాలు తెలిసి అవ్వ తాతలు ఉసిరిపోసుకున్నారని వారు అన్నారు. వచ్చే ఎలక్షన్లో మేమంటే ఏంటో చూపిస్తామని వారన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ నాయకులు మాట్లాడుతూ వాలంటీర్లు రాజీనామాతో గంటకు మంట పుడుతుందని గంట కూటమిలో చేరికలు కంటే వాలంటరీ రాజీనామాలు ఎక్కువగా ఉన్నాయని దీనివల్ల గంట ఓటమి ఖాయమని వైసిపి నాయకులు అంటున్నారు.

59వ వార్డులో ఇండియా కూటమి అభ్యర్థి అత్తిలి విమల ప్రచారం

విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతం పరిధి 59వ వార్డు చైతన్య నగర్, కొత్త నక్కవాని పాలెం, పాత చెక్ పోస్ట్ , గాజువాక ఆర్ టి సి డిపో ప్రాంతాల్లో ఇండియా కూటమి సిపిఐ అభ్యర్థి అత్తిలి విమల శనివారం కొండవల ప్రాంతాల్లో పర్యటించి ఇంటింటా కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారాన్ని సాగించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి నూతన నాయకత్వం కావాలని ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే సిపిఐ లాంటి కమ్యూనిస్టు పార్టీల వల్ల జరుగుతుందని అన్నారు కావున వచ్చే ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుకి, కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి సత్యారెడ్డి హస్తం గుర్తుకి ఓట్లు ఓటేసి మార్పును తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సిపిఐ నాయకులు కాంద్రేకులు సత్యాంజనేయ గుడాల రాంబాబు గండ అప్పారావు గుడాల జయ తదితరులు పాల్గొన్నారు

శాస్త్రోక్తంగా ప్రారంభమైన తొలివిడత చందనం అరగదీత

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహలక్ష్మీ నృసింహ స్వామి వారికి తొలివిడత చందనం అరగదీత కార్యక్రమం శాస్త్రోక్తంగా ప్రారంభ మైంది. పాంచరాత్ర ఆగమ శాస్త్రాన్ని అనుసరించి ఉదయం 6.30 గంటల నుంచి ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ నెల 10న చందనోత్సవాన్ని (నిజరూప దర్శనం) పురస్కరించుకుని స్వామికి తొలి విడతగా మూడు మణుగుల (125 కిలోల) చందనాన్ని సమర్పిస్తారు. ఇందులో భాగంగా తొలుత బేడా మండపంలో తొలి చందనం చెక్కను ఉంచి పూజలు నిర్వహించారు. ప్రధానార్చకులు జి.శ్రీనివాసాచార్యులు చందనం చెక్కను శిరస్సుపై పెట్టుకుని బేడా ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో మూలవిరాట్ సన్నిధిలో చందనం చెక్కకు అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించారు. నోటికి గంతలు కట్టుకుని ప్రధాన అర్చక స్వాములు తొలిచందనాన్ని శాస్త్రోక్తంగా అరగదీశారు. ఏ.ఈ.ఓ, సూపరిండెంట్, సిబ్బంది చందనం అరగదీత ప్రారంభించారు. ఆలయ స్థానాచార్యులు టిపి రాజగోపాల్ ఆధ్వర్యంలో అర్చక బృందం, వేదపండితులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈఓ సాంప్రదాయ దుస్తులను సిబ్బంది అందజేశారు. ఐదు రోజుల పాటు ఈ అరగదీత కార్యక్రమం జరగనుంది.

సమస్యల పరిష్కారంలో ముందుంటా : పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

విశాలాంధ్ర - మర్రిపాలెం : పశ్చిమ నియోజక వర్గంలో శెట్టిబలిజిల సమస్యలు పరిష్కారంలో ముందుంటానని పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. శెట్టిబలిజీ కుల పెద్దలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అన్ని కులాలను సమాన దృష్టితో చూస్తుందని అన్నారు. ప్రభుత్వం అందించిన పథకాలు రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేశాయని అన్నారు. శెట్టి బలిజిలు వైసీపీకి మద్దతు పలకడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ విజయానికి కృషి చెయ్యాలని కోరారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు చేసిన అభివృద్ధిని వివరించిన ఆయన, ఎమ్మెల్యే గా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో మరోసారి వైసీపీ ప్రభుత్వం రావాలని, అందుకు ప్రజలందరు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి గా తనకు, ఎంపీ అభర్థి బొత్స ఝాన్సీ లకు ఫ్యాన్ గుర్తుకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలన్నీ అమలవుతాయని అన్నారు. అన్ని కులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ లు ఏర్పాటు చేసి, ఆయా కులాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు కృషి చేసిందని తెలిపారు.

స్టీల్ ప్లాంట్ పరిరక్షణ కోసం ఎంపీగా గెలిపించాలి

ప్రజా శాంతి పార్టీ అభ్యర్థి డాక్టర్ కేఏ పాల్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : విశాఖ ఎం పీ గా తనను గెలిపించాలని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు, విశాఖ ఎం పీ, గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కేఏ పాల్ పేర్కొన్నారు. ఆయన ఆశిల మెట్ట వద్ద గల పార్టీ కార్యాలయంలో శనివారం డాక్యుమెంటరీ ప్రదర్శించారు.అనంతరం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తాను అన్నారు. తాను ఎంపీగా గెలిస్తే చర్చిల మీద దాడులు జరగవు అన్నారు. యేసు క్రీస్తు ఏకైక లోక రక్షకుడు అని పేర్కొన్నారు. సిఎం జగన్ మోహన్ రెడ్డి అదానికి గంగ వరం పోర్టు కారు చౌకగా కట్ట బెట్టారు అని ఆరోపించారు. హైదరాబాద్‌కి చెందిన అభిమాని సునీల్ పావు గంట ప్రచార చిత్రం తయారు చేసి పంపాడు. విశాఖలో పార్లమెంట్ నియోజక వర్గం పరిధి లో గల ఏడు అసెంబ్లీ నియోజక వర్గంల లో ప్రచారం చేశాను అన్నారు. విశాఖ అభివృద్దే తన ధ్యేయం. విశాఖను దోచుకున్న వారు మళ్ళీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ముందుకు వచ్చారు. తాను గెలిస్తే పది రత్నాలు అమలు చేస్తాం. టిడిపి ఎం పి అభ్యర్థి భరత్, వైసిపి ఎం పి అభ్యర్థి ఝాన్సి కి ఓట్లు వేసి వృధా చేయొద్దు. ప్రజలు కుండ గుర్తు మీద ఓట్లు వేయాలి అని కోరారు. టీడీపీ, వైసిపి దోచుకున్న పార్టీలు అని విమర్శించారు. మణిపూర్ ఘటన మీద ప్రతిపక్షాలు నోరెత్తలేదు అని మండి పడ్డారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయకుండా కోర్టు ఆర్డర్ తెచ్చాను అని గుర్తు చేశారు. ఈ మీడియా సమావేశంలో ప్రజా శాంతి పార్టీ పార్టీ నేతలు ఏసుపాదం, రవి కుమార్, జ్యోతి, శ్యామ్ మాథ్యుల్ పాల్గొన్నారు.

ఇండియా కూటమితోనే అభివృద్ధి : స్టాలిన్

విశాలాంధ్ర - గాజువాక : ఇండియా కూటమి తోనే అభివృద్ధి సాధ్యమని సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు ఏ.జే.స్టాలిన్ అన్నారు. ఇండియా కూటమి బలపరచిన సిపిఎం గాజువాక అసెంబ్లీ అభ్యర్థి ఎం.జగ్గనాయుడు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం 72 వ వార్డు పరిది లోని ఆర్కె హాస్పిటల్ ఏరియా, చైతన్య నగర్, మెహర్ నగర్, ప్రశాంతి నగర్‌లతో పాటు 60 అడుగుల రోడ్డులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ. ఇండియా కూటమి బల పరచిన సిపిఎం అభ్యర్థి గెలుపు కోసం ప్రజలంతా ఓటు వేయాలని కోరారు. ఈ ప్రచారం లో సిపిఐ నాయకులు జి.ఆనంద్, జె.రామ కృష్ణ, అప్పారీ విష్ణు మూర్తి, పి.దుర్గా రావు, కర్రి వెంకటేశ్వర రావు, సిపిఎం నాయకులు ఎం.రాంబాబు, రాజేంద్ర ప్రసాద్, ఎస్.వి.కె.పరశురామ్, జగన్, రమణ, కాంగ్రెస్ నాయకులు అప్పల నాయుడుతో పాటు నాయకులు పాల్గొన్నారు.

ఉంగరం గుర్తుతో గుంటూరు ఇంటింటి ప్రచారం

విశాలాంధ్ర - పెందుర్తి : స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుంటూరు వెంకట నర సింహా రావు తనకు కేటాయించిన ఉంగరం గుర్తుతో ఇంటింటి ప్రచారాన్ని చురుగ్గా సాగిస్తున్నారు శని వారం ఉదయం జంగాలపాలెం పంచాయతీ, పెందుర్తి, సరిపల్లి, చిక్కాల పేట, రెల్లి వీధి, నీలకంతాపురం గ్రామాలలో సతీమణి భారతి, కుటుంబ సభ్యులు ముఖేష్, స్థానిక నాయకులు సాయి ప్రియ, వరలక్ష్మి, కనకమహాలక్ష్మి, సన్యాసమ్మ, దేవి, అవినాష్, బాబ్జీ తదితరులతో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు. ఆయా గ్రామా లలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలిసి ఉంగరం గుర్తు గల కరపత్రాలను పంపిణీ చేసారు. జీవీఎన్ ట్రస్ట్ ద్వారా తన కుటుంబం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వెల్లడించారు. యువతకు ఉపాధి, ఆవాసాలలో మౌలిక వసతులు కల్పన, వైద్య, విద్యా రంగాల అభివృద్ధి తన ప్రాధాన్యాలని వాటిని సాధించేందుకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పలు ప్రాంతాలలో గుంటూరు నరసింహారావుకు మహిళలు యువకులు మద్దతు తెలిపి మీ వెంటే నడుస్తామంటూ హామీ ఇచ్చారు.

ఏసీఏలో విప్లవాత్మకమైన మార్పులు....

ఏసీఏ 71వ వార్షిక సర్వసభ్య సమావేశంలో పలు తీర్మానాలకు ఆమోదం

విశాలాంధ్ర - పీఎం పాలెం : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌లో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు ఏసీఏ అధ్యక్షులు పి.శరత్ చంద్రారెడ్డి వెల్లడించారు. శనివారం స్థానికంగా ఉన్న ఓ హెూటల్‌లో ఏసీఏ అధ్యక్షులు పి.శరత్ చంద్రారెడ్డి అధ్యక్షతన ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 71వ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం ఏసీఏ కార్యదర్శి ఎస్.ఆర్.గోపినాథ్‌రెడ్డి సమర్పించిన 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన నివేదికను, ట్రెజరర్ ఎ.వి.చలం నివేదించిన ఆడిటెడ్ అకౌంట్స్, బడ్జెట్ రిపోర్ట్‌ను సభ్యులు ఆమోదించారు. తర్వాత ఏసీఏకు సంబంధించిన క్రికెట్, స్టాడింగ్ కమిటీలను నియమించారు. అనంతరం గవర్నింగ్ కౌన్సిల్ ఇద్దరి ప్రతినిధుల ఫలితాలను ఎన్నికల అధికారి రమాకాంత్ రెడ్డి వెల్లడించారు. సమావేశంలో ఏసీఏ ఉపాధ్యక్షులు పి.రోహిత్ రెడ్డితో పాటు ఏసీఏ ఫుల్ మెంబర్లు, అపెక్స్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఈవోకు సన్మానం..

ఏసీఏ మాజీ సీఈవో డా. ఎం.వి.శివారెడ్డిని ఏసీఏ వార్షిక సర్వసభ్య సమావేశం అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డా. ఎం.వి.శివారెడ్డి మాట్లాడుతూ ఇన్నాళ్లూ ఏసీఏ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులో ఏసీఏకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

వైసీపీలో చేరిన టీడీపీ, బీజేపీ జనసేనా నాయకులు

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన కెకె.రాజు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : తాటిచెట్లపాలెంలో గల45 వార్డు ఎన్నికల కార్యా లయంలో విశాఖ ఉత్తర నియో జక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సమక్షంలో 45 వార్డ్ కార్పొరేటర్, జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్ ఆధ్వర్యంలో45వ వార్డు పరిధి తారకరామానగర్, సంతోషిమాత కాలనీ, రామచంద్రానగర్ లక్ష్మి నారాయణపురం-2 కి చెందిన టిడిపి,బిజెపి, జనసేనకు చెందిన 200 మంది కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కెకె రాజు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు పార్టీలో చేరిన వారిలో కొప్పిశెట్టి రమణ(టీడీపీ), రావూరి రాంబాబు (టీడీపీ), మైలపల్లి హరి (టీడీపీ), ఇప్పిలి జనార్దన (బీజేపీ), కాయల అప్పలరాజు (బీజేపీ) తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తర నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు చొక్కా కుల వెంకటరావు, 45 వార్డ్ అధ్యక్షులు పైడిరమణ,బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రాయుడు శ్రీను, సీనియర్ నాయకులు హరి పట్నాయక్ మరియు పార్టీ శ్రేణులు రాష్ట్ర, పార్లమెంట్, సిటీ నాయకులు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు, మండల ఇంచార్జ్ లు రాష్ట్ర అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, బూత్ కన్వీనర్లు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

గంటా శ్రీనివాస్ కాపు ద్రోహి..

కాపునాడు జిల్లా అధ్యక్షులు తోట రాజీవ్ మండిపాటు

విశాలాంధ్ర - పీఎం పాలెం : రియల్ ఎస్టేట్ వ్యక్తులను ఎన్నికలకు గంటా వాడు కుంటున్నారని, భీమిలి ప్రజలు మరోసారి గంటను గెలిపించడానికి సిద్ధంగా లేరని, గంటా పోటీ చేసిన నియోజకవర్గంలో మళ్ళీ పోటీ చెయ్యడు అని కాపునాడు విశాఖ జిల్లా అధ్యక్షుడు తోట రాజీవ్ అన్నారు. పీఎం పాలెం ఎదురుగా గల కన్వెన్షన్ సెంటర్లో విశాఖ జిల్లా కాపు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయనతోపాటు లంక మోహన్ రావు తదితరులు మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు ఎక్కడ పోటీ చేసిన అక్కడి ప్రజలకు అందుబాటులో ఉండడన్నారు. గంటా ఏ నాడూ చట్ట సభలకు వెళ్ళింది లేదన్నారు. గంటాకు పొలిటికల్ బ్రోకర్ పోస్ట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు. గంటా మాకు అవసరం లేదని భీమిలి ప్రజలు అంటున్నారని, గంటా మంత్రిగా ఉండి విశాఖకు ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. గంటాను పవన్ కళ్యాణ్ పలుమార్లు తిట్టాడని, అలాంటి గంటాకు ఎంత డబ్బులు తీసుకొని టికెట్ ఇచ్చారన్నారు. నోటికాడ కూడు లాక్కోవడం గంటాకు అలవాటు అని కాపు నేతలు మండిపడ్డారు. గంటా రాజకీయ బంధిపోటు, దొంగ అని, అన్నారు. ఈ కార్యక్రమంలో కాపు సంఘాల నాయకులు వంకాయల మారుతి ప్రసాద్, అల్లాడ వెంకట్రావు, బొద్దాపు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

భీమిలిలో టీడీపీకి భారీ షాక్

విశాలాంధ్ర - మధురవాడ : సార్వత్రిక ఎన్నికలు కీలక దశకు చేరుకున్న వేళ పలువురు వైఎస్సార్ సీపీలో చేరారు. మధురవాడ ఐటీ సెజ్ జంక్షన్ వద్ద గల వైవీ సుబ్బారెడ్డి నివాసంలో ఇద్దరు కీలక నాయకులు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, వైఎస్సార్సీపీ నాయకుడు తోటరాజీవ్, దాట్ల పెద్దబాబు ఆధ్వర్యంలో టీడీపీ ఆనందపురం మండల అధ్యక్షుడు బొద్దాపు శ్రీను, నాయకులు బొద్దాపు ప్రసాద్ పతివాడ శ్రీనివాస్ అనుచరులతో కలిసి పార్టీలో చేరారు వీరికి వైఎస్సార్సీపీ రీజినల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాటాడుతూ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి అవుతార న్నారు పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని, వారికి ఎప్పటికీ గౌరవం తగ్గదని చెప్పారు. గత ఐదేళ్లలో సీఎం జగన్ అమలు చేసిన సంక్షేమ పథకాలు పేదరికాన్ని తగ్గించడంతోపాటు పేదలకు విద్య, వైద్యం, ఇళ్లు వంటి వాటిని చేరువచేశాయన్నారు. సమాజానికి మేలు చేస్తున్న కార్యక్రమాలు, సంక్షేమ పాలన, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పలువురు వైఎస్సార్సీపీలో చేరుతు న్నట్లు అన్నారు అనంతరం బొద్దాపు శ్రీను మాట్లాడుతూ గంటా శ్రీనివాసరావు లాంటి అవినీతి పరుడు ఎవరూ లేరు అలాంటి వ్యక్తికి సీటు ఇవ్వడం దారుణమని ఆయన చుట్టూ ఉన్న వారందరూ రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్ప ఇంకెవరూ లేరని అవంతి శ్రీనివాస్ గారు లాంటి మచ్చలేని నాయకుడు గెలుపుకు క్రృషి చేస్తానని అన్నారు. భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ, వైఎస్సార్సీపీ యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ ముత్తంశెట్టి నందేశాబాబు పాల్గొన్నారు.

హామీల అమలుపై పాలక, ప్రతిపక్ష నాయకులను నిలదీయండి : ప్రజా సంఘాలు

విశాలాంధ్ర - భీమిలి : రాష్ట్రానికి ప్రత్యేక హెూదా మరియు ప్రజా సమస్యలపై ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం(ఏపీఆర్‌సిఎస్), అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏఐఎఫ్‌టీ యు) ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి), అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (విజృంభన) తదితర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలో ఏప్రిల్ 14న ప్రారంభమై సాగుతున్న" జనచైతన్య యాత్ర" విశాఖ జిల్లా, తగరపు వలస, (భీమిలి జోన్ ఒకటి) చేరుకుంది. స్థానిక స్థానిక అంబేద్కర్ సెంటర్ నుండి ప్రధాన వీధులలో, కరపత్రాలు పంచుతూ ప్రదర్శన నిర్వహించారు. అరుణోదయ కళాకారుల బృందం తన ఆటపాటలతో ప్రజలను ఉత్తేజపరుస్తూ ఈ ప్రదర్శన కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ,,ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు వల్లూరి రాజబాబు, రాష్ట్ర నాయకులు నాగేంద్ర మాస్టర్ లు మాట్లాడుతూ ప్రజలు గత 73 ఏళ్లుగా ఓట్లు వేస్తున్న వారి బ్రతుకులు మారలేదని, పేదవాడు మరింత పేద వాడిగా మారారని, పేద మధ్యతరగతి ప్రజల ఓట్లతో గద్దె నెక్కి పేద మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతూ సంపన్నులకు వరాలు కురిపిస్తున్నారని విమర్శించారు.. గత పది ఏళ్లలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మునుపుడి కంటే దారుణంగా మతం ముసుగులో దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచి పెడుతున్నారని, ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు, నిర్బంధాలు, అణిచివేత చర్యలకు పాల్పడుతూ నియంతృత్వ పాలను కొనసాగిస్తున్నారని, అధిక ధరలు, నిరుద్యోగం, పన్నుల భారం, వంటి అనేక సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా రని అన్నారు. గత 10 ఏళ్లలో టిడిపి, వైసిపి ఈ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా లేకుండా, విభజన హామీలు అమలు చేయకుండా రాష్ట్రాన్ని తీరని అన్యాయానికి గురి చేశారన్నారు. ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ల కోసం వచ్చే పాలక ప్రతిపక్ష పార్టీలను సమస్యలపై నిలదీయాలని, కులమతాలకు అతీతంగా పీడిత ప్రజలందరూ ఏకమై ఎన్నికల్లో డబ్బు, మద్యం, కులం, మతం వంటి ప్రలోభాలకు లోనవ్వకుండా పోరాడాలని ప్రజా సంఘాల తరఫున పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు, నెల బాలుడు, ,ఏఐఎఫ్ టు యు, కుంచె అంజిబాబు, ప్రగతిశీల మహిళా సంఘం (స్త్రీ విముక్తి) రాష్ట్ర నాయకురాలు బి గంగా, అరుణోదయ సాంస్కృతి సమాఖ్య తెలంగాణ కార్యదర్శి మల్సూర్, ఆంధ్ర కార్యదర్శి సుధాకర్, పోతుల రమష్ రాకేష్, రామన్న, సూర్య కళ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు శీతల పానీయాలు పంపిణీ చేసిన ప్రియాంక

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం శొంఠ్యాం గ్రామ పంచాయతీ, ఆనంద పురం, పంచాయతీలలో ఉపాదీ హామీ కూలీలతో ముత్తం శెట్టి ప్రియాంక మాటామంతి, ప్రియాంక మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలగ్గా జగన్మోహన్ రెడ్డి సంక్షేమం అభివృద్ధి గురించి వివరించి మరల జగన్మోహన్ రెడ్డి గ ముఖ్యమంత్రి కావాలంటే తన తండ్రిగారైన అవంతి శ్రీనివాసరావుని గెలిపించాలని పథకాలన్నీ కొనసాగాలన్న అవినీతి లేని పాలన కావాలన్నా ఒక్క జగన్మోహన్ రెడ్డి వల్లనే సాధ్యమని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాలంటే తన తండ్రి గారికి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. బొత్స ఝాన్సీని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా గెలిపించాలని అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, వైస్ ఎంపీపీ పాండ్రంకి శ్రీను, సర్పంచులు గ్రరెడ్డి శ్రీను, షినగం అప్పలరాజు, చందక లక్ష్మి, భీమిలి నియోజవర్గం యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట జగన్, అప్పలస్వామి ఎంపీటీసీలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మునువానిపాలెంలో భారీ అన్నసంతర్పణ

విశాలాంధ్ర - పద్మనాభం : పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ మునువానిపాలెం గ్రామంలో శ్రీ బంగారమ్మ తల్లి 11వ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం భారీ ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలోని యువతి యువకులు, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ,నాయకులు, అన్ని రాజకీయ పార్టీ నాయకులు అందరూ కలిసి వేకువజాము నుంచి అమ్మవారికి పూజలు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ ఎత్తున భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని ఈ మహా అన్న సంత ర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. సుమారు 3500 మంది భక్తులు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించినట్లు కమిటీ సభ్యులు తెలియజేశారు.

ఉక్కు పరిశ్రమను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటీకరణ కానీయం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : విశాఖ ఉక్కు పరిశ్రమని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేటుపరం కానీయమని దాన్ని పరిరక్షించుకోడానికి ఎంతవరకైనా పోరాడు తామని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ స్పష్టం చేశారు. గాజువాక నడుపూరులో నిర్వహించిన స్టీల్ ఫ్యాక్టరీ ఉద్యోగుల, కార్మికుల సమావేశంలో, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు చిన్ననాటి నుంచి ఎంతో అనుబంధం ఉన్న ఉక్కు పరిశ్రమను పరిరక్షించడంలో, గతంలో ఎంపిగా ఉన్నప్పుడు గట్టిగా మాట్లాడానని తెలిపారు. ఆనాడు విశాఖ ఉక్కును నవరత్నాల్లో చేర్పడం వెనక తన కృషి కూడా ఉందని, నష్టాల సాకుతో దానిని ప్రైవేట్ పరం చేసే ప్రయత్నాలను దీటుగా ఎదుర్కొంటామని బొత్స ఝాన్సీ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు విశాఖ ఉక్కు విషయంలో రాజీ లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారని, స్వయంగా ప్రధానమంత్రి సమక్షంలోనే ఈ అంశాన్ని లేవనెత్తి రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను సూటిగా చెప్పారని ఆమె గుర్తు చేశారు. ఇదే విషయమై అసెంబ్లీలో తీర్మానం చేసి మరి పంపించారని, ఇకపై కూడా దాని పరిరక్షణ విషయంలో రాజీ పడబోరని, అన్నారు. ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేస్తున్న పార్టీల కూటమికి ఎన్నికల్లో గట్టి గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమం, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకోవడంలో ముందుండే ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారికి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని ఆమె ఉక్కు పరిశ్రమ కార్మికులను కోరారు. ఎంపీగా తనకు అవకాశం ఇస్తే కార్మికుల గొంతుకను బలంగా వినిపిస్తానని పేర్కొన్నారు.

నేటి నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం

ఉద్యోగుల కోసం ఏయూలో ఫెసిలిటేషన్ కేంద్రాలు : జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ఆదివారం నుంచి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ మొదలవుతుందని ఈ మేరకు పటిష్ట ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సౌలభ్యార్థం ఏయూ తెలుగు, ఇంగ్లీషు మీడియం పాఠశాలల్లో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఐదో తారీఖున పీవోలకు, ఏపీవోలకు, 6వ తేదీన ఓపీవోలకు ఏయూ తెలుగు మీడియం పాఠశాలలో ఓటింగ్ ప్రక్రియ ఉంటుందన్నారు. ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగులకు 5 నుంచి 8వ తేదీ వరకు ఏయూ ఇంగ్లీషు మీడియం పాఠశాల మొదటి అంతస్తు భవనంలో ఓటింగ్ ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. రెండో విడత ర్యాండమైజేషన్ పూర్తయిన ఉద్యోగులకు ఆదివారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని, శిక్షణ తరగతులు కొనసాగుతున్న క్రమంలోనే వారు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉద్యోగులను శిక్షణ శిబిరాల నుంచి ఫెసిలిటేషన్ కేంద్రాలకు తీసుకెళ్లేందుకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశామని వివరించారు. వారు ఆయా కేంద్రాల వద్ద ఎక్కడకు వెళ్లాలి.. ఎక్కడ ఓటు వేయాలి అనే అంశాలను తెలుపుతూ ఏయూ పాఠశాల వద్ద ప్రత్యేకంగా సైన్ బోర్డులు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. అలాగే ఓటు హక్కు వినియోగించుకొనేందుకు ఫెసిలిటేషన్ కేంద్రాలకు చేరుకున్న ఉద్యోగులకు సహాయపడేందుకు, సమాచారం అందించేందుకు హెల్పర్లను కూడా నియమించామని చెప్పారు. ఎన్నికల విధుల్లో భాగస్వామ్యమయ్యే అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవటం ద్వారా తప్పకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రకటన ద్వారా జిల్లా కలెక్టర్ సూచించారు.

మత్స్యకారులకు అండగా జగనన్న ప్రభుత్వం

19వ వార్డు పెదజాలరిపేటలో మేము సిద్ధం...మా బూత్ సిద్ధం సభ

విశాలాంధ్ర - విశాఖ సిటీ : తూర్పు నియోజకవర్గంలో "మేము సిద్ధం మా బూత్ సిద్ధం" సభ కార్యక్రమం స్థానిక 19వ వార్డ్ పెదజాలరిపేట, సాగరతీరాన వద్ద శనివారం మత్స్యకార వైసిపి నాయకులు రామచంద్రరావు ఆధ్వర్యములో జరిగింది. ఈ కార్యక్రమానికి విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూలి ఈ రోజు పెద జలరిపేట సాగర తీరాన వేలాది మందితో ఈ సిద్ధం సభలో ప్రజలు పాల్గొనడం ఆనందదాయకమన్నారు. ఇప్పటికీ ఈప్రాంతంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ముఖ్యంగా రోడ్లు డ్రైనేజీలు ఆలయాల ఆధునికరణ కళ్యాణ మండపాలు ఆధునికరణ చేశామన్నారు. రానున్న రోజులలో మరల ఏపీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగనన్న పాలనలో పక్క గృహ కల్పనకు కృషి చేస్తానన్నారు. 58 నెలల్లో ఏపీ ముఖ్యమంత్రి జగనన్న ప్రతి నెల ఒక్కరోజు ఆలస్యం అవ్వకుండా ఇచ్చిన పెన్షన్లు ఈరోజు కేవలం రాజకీయ కుతంత్రాలుతో వాలంటరీవ్యవస్థను ఆపివేసి పెన్షన్ దారులు సమయానికి ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారన్నారు.

జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే రాష్ట్ర పరిస్థితి అధోగతే

విశాలాంధ్ర - పెందుర్తి : జగన్ ప్రభుత్వాన్ని గద్దె దించకపోతే రాష్ట్ర పరిస్థితి అధోగతేనని ఎన్డీఏ కూటమి పెందుర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ఆందోళన వెలిబుచ్చారు. అనకాపల్లి జిల్లా, పెందుర్తి నియోజకవర్గం పరిధిలోని సబ్బవరం మండల కేంద్రంలో కూటమి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన నాయకుడు, న్యాయవాది బలి రెడ్డి అప్పారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పంచకర్ల రమేష్ బాబు, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొనగా మహిళలు హారతు లిచ్చి, కోలాటాలతో స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ సబ్బవరంలో వైసీపి ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి శూన్యమని, కనీస మౌలిక సౌకర్యాలు కూడా కల్పించలేకపోయారని ఎద్దేవా చేశారు. చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలలో గాజు గ్లాస్ గుర్తుపై పోటీ చేస్తున్న తనను ఎమ్మెల్యేగాను, కమలం గుర్తుపై పోటీ చేస్తున్న సీఎం రమేష్ నాయుడును ఎంపీగాను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కూటమి నాయకులు మిడతాడ మహాలక్ష్మినాయుడు, ఇందలి రమణ,గండి దేముడు, కొటాన అప్పారావు, కోరాడ శ్రీనివాసరావు, గండి వంశీదీప్, నర్సింగరావు, ఆకుల గణేష్, బర్ల రమణ, టి.శేఖర్, ఎమ్ అక్కుబాబు, కన్నంనాయుడు, ఆదారి వెంకీ తదితరులు పాల్గొన్నారు.

టీవీ అమ్మకాలు వృద్ధి లక్ష్యంగా శామ్‌సంగ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : శామ్ సంగ్, భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్, ఏఐ టెలివిజన్‌ల 2024 శ్రేణిని ప్రారంభించడం ద్వారా భారతదేశంలో తన టెలివిజన్ వ్యాపారం కోసం రూ. 10,000 కోట్ల విక్రయాల మైలురాయిని చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, భారతదేశంలో ఇప్పటివరకు ఏ టెలివిజన్ బ్రాండ్ ఈ ముఖ్య మైన మైలురాయిని సాధించలేదు. మా కొత్త శ్రేణి ఏఐ-ఆధారిత 8కే నియో క్యూ ఎల్ఈడి లు, 4 కే నియో క్యూ ఎల్ఈడీ, ఓఎల్ఈడి టీవీల ప్రారంభంతో, ఈ సంవత్సరం మా ఆదాయాన్ని పెంచి, భారతదేశంలో మా మార్కెట్ నాయకత్వాన్ని విస్తరించగలమన్న నమ్మకం మాకు ఉంది. 2024లో, భారతదేశంలో మా టీవీ వ్యాపారం ద్వారా రూ. 10000 కోట్ల ఆదాయంలో మైలు రాయిని సాధించాలని మేము చూస్తున్నాము. మా నియో క్యూ ఎల్ఈడి 8కె ఏఐ టీవీలు లైఫ్‌లైక్ పిక్చర్ క్వాలిటీ ప్రీమియం ఆడియోతో లీనమయ్యే వీక్షణ అనుభవాన్ని వాగ్దానం చేస్తాయి" అని మిస్టర్ మోహన్‌దీప్ సింగ్,సీనియర్ వైస్ ప్రెసిడెంట్, విజువల్ డిస్‌ప్లే బిజినెస్, శామ్‌సంగ్ ఇండియా అన్నారు.

రాజ్యాంగం ఇచ్చిన వజ్రాయుధం ఓటు

విశాలాంధ్ర - విశాఖ సిటీ : రాజ్యాంగం అందించిన వజ్రాయుధం ఓటు.... జనహితం కోరి ఓటు వేయాలి. ..అంటూ యువతరం నినదించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం, స్వీప్ సంయుక్తంగా సిరిపురం కూడలిలో ప్రత్యేక ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని ఏయూరిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ ప్రారంభించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఫోటో స్పాట్‌ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఓటు విలువను తెలియజేస్తూ విద్యార్థులు లఘు నాటికను, ఫ్లాష్‌మాబ్,మానవహారం నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఓటు ఆవశ్యకతను చాటారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ.నరసింహారావు, టి.శోభశ్రీ, కె.సీతామాణిక్యం, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్, డాక్టర్ పల్లవి, ఆచార్య రాజ్యలక్ష్మి, ఆచార్య నాగభూషణం, ఆచార్య చంద్రకళ పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నగరవాసులు ఆసక్తిగా తిలకించారు.

జనసేనలో చేరిన వైసీపీ యువకులు

విశాలాంధ్ర- పెందుర్తి : జీవీఎంసీ 93వ వార్డు విరాట్ నగర్ కు చెందిన వైసిపి కార్యకర్తలు శనివారం ఉదయం పెందుర్తి జనసేన అభ్యర్థి పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో సుమారు 50 మంది యువకులు జనసేన పార్టీలో చేరారు. వారికి రమేష్ బాబు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైసిపి హయాంలో యువతకు ఉపాధి లేదు. ఉద్యోగ అవకాశాలు లేక చాలామంది యువకులు ఇబ్బంది పడుతున్నారని రాబోయే రోజుల్లో జనసేన బీజేపీ తెలుగుదేశం కూటమి అభ్యర్థులు గెలవాలని అందుకే జనసేన పార్టీలో చేరుతున్నామని యువ నాయకుడు కోరాడ అరుణ్ కుమార్, ఎన్ని వినోద్ కుమార్, సతీష్, బాలేశ్వర్ రెడ్డి, సునీల్ వర్మ, హరీష్ కుమార్ తో పాటు పలువురు యువకులు జనసేన పార్టీలో అయ్యారు. ఈ కార్యక్రమంలో 93 వార్డ్ కార్పొరేటర్ రాపర్తి కన్నా 93 వ వార్డు జనసేన అధ్యక్షుడు ఆదిబాబు సోమశేఖర్.ఎర్ర నాగరాజు. గిరిబాబు బానోజీరావు బలిరెడ్డి శ్రీను వెంకటేష్ కర్రి గాంధీ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా తగిన చర్యలు చేపట్టండి

సీఈవో ముకేశ్ కుమార్ మీనా

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని, సమష్టి కృషితో ముందుకు వెళ్లాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా జిల్లా అధికారులకు సూచించారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా సమన్వయం వహించాలని, సమర్థంగా విధులను నిర్వర్తించాలని పేర్కొన్నారు. ఒక్క రోజు పర్యటనలో భాగంగా శనివారం ఉదయం విశాఖపట్టణం విచ్చేసిన ఆయన ముందుగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను సందర్శించారు. అక్కడ పరిస్థితిని గమనించారు. ఈ క్రమంలో న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్సులో జరిగిన ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ డా.ఎ. మల్లికార్జున, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ ఇతర అధికారులతో కలిసి సీఈవో సునిశితంగా పరిశీలించారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ఒకటికి రెండు సార్లు తనిఖీ చేసుకోవాలని చెప్పారు. ప్రతి అంశాన్నీ చాలా సునిశితంగా పరిశీలించి పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించిన ఆయన అక్కడ కల్పించిన వసతులపై జిల్లా అధికారులను ఆరా తీశారు. ఉద్యోగులు ఓటు వేసేందుకు అనువుగా ఏయూ తెలుగు, ఇంగ్లీషు మీడియం పాఠశాలల పరిధిలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ కేంద్రాల చిరునామాలను తెలుపుతూ ఏర్పాటు చేసిన సైన్ బోర్డుల గురించి ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున జిల్లాలో చేపట్టిన చర్యల గురించి సీఈవోకు వివరించారు.

3వ వార్డులో కాంగ్రెస్ ప్రచారం

విశాలాంధ్ర - భీమిలి : ప్రచార కార్యక్రమంలో భాగంగా మన భీమిలి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ అడ్డాల వెంకట వర్మ రాజు గారి సతీమణి శ్రీ అడ్డాల స్వప్న గారు, యువ మహిళా కార్యకర్తలతో కలిసి 3వ వార్డు లోని గాడు వీధి, అప్పికొండ వీధి, నల్లి వీధి, కొంకు వీధి తదితర ప్రాంతాలలో గడప గడపకు విస్తృతంగా ప్రచారం కొనసాగించారు.

పనుల ప్రగతిని పరిశీలించిన రిజిస్ట్రార్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల హాస్టల్ చుట్టూ నిర్మిస్తున్న ప్రహరీ నిర్మాణం జరుగుతున్న ప్రాంతాన్ని ఏయూ ఇంజనీర్స్‌తో కలిసి రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ శనివారం సాయంత్రం పరిశీలించారు. పటిష్టగా నిర్మిస్తున్న రాతిగోడను పరిశీలించారు. పనుల ప్రగతిని యూనివర్సిటీ ఇంజనీర్ శంకర రావు, ఇంజనీరింగ్ వర్క్ డీన్ కె.శ్రీనివాస రావులు వివరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ దశా దిశా మారేది జగనన్న ప్రభుత్వంతోనే

సంక్షేమ పథకాలు పేదలందరికీ అందాలంటే జగనన్న సీఎం కావాలి

పశ్చిమ నియోజకవర్గం ప్రచారంలో బొత్స ఝాన్సీ

విశాలాంధ్ర- విశాఖ సిటీ : విశాఖపట్నం దశా దిశా మారాలంటే మరోసారి వైయస్సార్సీపీ అధికారంలోకి రావాల్సిందేనని విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. విశాఖను పరిపాలన రాజధానిగా చేసుకుని, లక్ష కోట్ల రూపాయలతో విజన్ విశాఖతో అభివృద్ధి పనులు కావాలంటే ముఖ్యమంత్రి వైయస్ జగన్ తోనే సాధ్యమని ఆమె అన్నారు. విశాఖపట్నం నియోజకవర్గం కంచరపాలెం ప్రాంతంలో శనివారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక హ్యాపీ హెూమ్స్, భవాని గార్డెన్స్ వీధుల్లో, శ్యామ్ నగర్ నుంచి మర్రిపాలెం ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించి ఎంపీగా తనను, ఎమ్మెల్యేగా ఆనంద్ కుమార్ ను గెలిపించుకుని జగనన్నకు అండగా నిలవాలని అభ్యర్థించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి, ఫ్లై ఓవర్లు, ఆరు లైన్ల రోడ్లు, అంతర్జాతీయ స్థాయి స్టేడియంలు తదితర మౌలిక సదుపాయాల విస్తరణ వైయస్ఆర్సీపీతోనే సాధ్యమని అందుకు ప్రజలంతా ఓటు ద్వారా మద్దతు పలకాలని బొత్స ఝాన్సీ విజ్ఞప్తి చేశారు. ఈ నియోజకవర్గంలోనే ఉందని, ఇక్కడి గళాన్ని పార్లమెంటులో వినిపించే అవకాశం కల్పించాలని ఆమె విన్నవించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి సంకల్పమైన ఉత్తరాంధ్ర సమగ్రాభి వృద్ధికి కలసికట్టుగా పాటుపడుదామని అన్నారు. గడప గడపకు సంక్షేమ ఫలాలు అందాలంటే, ముఖ్యమంత్రిగా జగనన్నే ఉండాలని అందుకు ఆయన ప్రతినిధులుగా ఇక్కడి అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలకు పోటీ చేస్తున్న తనను, ఆనందకుమార్‌ను తమ ఓటు ద్వారా ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రిగా తాను చేసిన పనులను, అమలు చేసిన సంక్షేమ పథకాలను మేనిఫెస్టోలో స్పష్టంగా చెప్పిన గొప్ప వ్యక్తి మన సీఎం జగన్మోహన్ రెడ్డి గారిని అని అన్నారు. మన పిల్లల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండడానికి, స్థానికంగా మరిన్ని పరిశ్రమలు రావడానికి, కుల మతాలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందడానికి వైయస్సార్సీపీనే అధికారంలోకి రావలసిన అవసరం ఉందని ఆమె నొక్కి చెప్పారు. పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని అన్ని సెగ్మెంట్లలోనూ తమ పార్టీనే బలపరచాలంటూ కోరారు. ఈ ప్రచారంలో వైయస్సార్సీపి సీనియర్ నాయకులు రమణ కుమారి, పీలా ఉషారాణి తదితరులు పాల్గొన్నారు. ప్రచారానికి వచ్చిన నాయకులకు స్థానిక హ్యాపీ హెూమ్స్ ఓనర్స్ అసోసియేషన్ తాము ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి సారించాలంటూ వినతి పత్రం సమర్పించారు.

టీడీపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడుతో కంచర్ల భేటీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఎన్నికల ప్రచారం లో భాగంగా వచ్చిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు తో ప్రముఖ నిర్మాత, ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచర్ల అచ్యుత రావు శుక్ర వారం భేటీ అయ్యారు. ఆయన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడుతో భేటీ అయ్యారు. కంచర్ల ఇటీవలే టీడీపీలో విశాఖ ఎం పీ అభ్యర్థి శ్రీ భరత్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి వెలగ పూడి రామ కృష్ణ బాబు తదితరులు సమక్షంలో చేరడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారం నిమిత్తం వచ్చిన అచ్చెన్నాయుడు తో ఆయన నివాసంలో కంచర్ల భేటీ కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. కంచర్ల అచ్యుత రావు విశాఖ నగరంలో బలమైన సామాజిక వర్గం నాయకుడుగా గుర్తింపు పొందారు. ఆయన కొన్ని దశాబ్దాలుగా ఉప కార్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వేలాది మంది నిరుపేదలకు పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అలాగే, వినాయక చవితి, దుర్గా దేవి నవ రాత్రి వంటి ఉత్సవాలకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నారు. రంజాన్ వంటి పర్వ దినాలలో ముస్లిం సోదరులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తుంటారు. అలాగే, కుటుంబ యజమాని మరణిస్తే వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నారు. విశాఖ తూర్పు తదితర నియోజక వర్గాల్లో కంచర్ల కు బలమైన ఓటు బ్యాంకు వుంది. ఆయన ట్రస్ట్ ద్వారా సేవలు పొందిన ప్రజలు వేల సంఖ్యలో వున్నారు. ఈ నేపథ్యంలో ఆయన భేటీ అయిన సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, ఇటువంటి నాయకుడు టీడీపీ కి ఎంతయినా అవసరం అని పేర్కొన్నారు. ఎన్నికల్లో సేవలు అందించాలి అని ఆయన సూచించారు. టీడీపీలో తగిన ప్రాధాన్యత, గుర్తింపు తప్పకుండా వుంటుంది అన్నారు. వైసిపి లో ఎంతో మంది నేతలు ఇమడలేక బయటకు వచ్చేస్తున్నారు అని గుర్తు చేశారు. విశాఖలో త్వరలోనే టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు ఎన్నికల ప్రచారం కోసం వస్తారని తెలిపారు. అప్పుడు చంద్ర బాబు నాయుడు తో భేటీ అయ్యేలా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. టీడీపీలో మీ లాంటి నేతలకు తగిన ప్రాధాన్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. విశాఖ పట్నం ఎంపి అభ్యర్థి శ్రీ భరత్, విశాఖ తూర్పు ఎమ్మెల్యే అభ్యర్థి వెలగ పూడి రామ కృష్ణ బాబు విజయానికి కృషి చేయాలి అని ఆయన కోరారు. కంచర్ల మాట్లాడుతూ, విశాఖలో టీడీపీ అభ్యర్థులు గెలుపునకు కృషి చేస్తాను అని పేర్కొన్నారు.

ఓటే ఆయుధం.. ఓటే భవిష్యత్తు

పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : బంగారు భవిష్యత్తు కోసం ఓటే ఆయుధమని దక్షిణ నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు శీతంరాజు సుధాకర్ అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలలో 'ఓట్ ఫర్ బెటర్ ఫ్యూచర్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రం బాగుపడాలంటే ఓటే ఆయుధమని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ఎస్ఐ జాతీయ సెక్రటరీ జనరల్ డాక్టర్ పి.ఎల్.కె.మూర్తి, జాతీయ ఉపాధ్యక్షుడు (సౌత్) యు.ఎస్.శర్మ, విశాఖపట్నం చాప్టర్ సభ్యులు బి.విజయప్రసాద్ మరియు పి ఆర్ మార్టిన్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల యోగ శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం యోగా విలేజ్‌లో నిర్వహిస్తున్న చిన్నారుల ఉచిత యోగ శిక్షణ శిబిరానికి మంచి స్పందన లభించింది. ఈ నెల 16వ తేదీ వరకు ఈ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రతీ రోజు ఉదయం 7 నుంచి 8 గంటల వరకు ఈ శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో యోగాసనాలను అభ్యశిస్తున్నారు.

ప్రజల నాయకుడు అవంతిని గెలిపిద్దాం..8వ వార్డులో విస్తృత ప్రచారం

విశాలాంధ్ర - సాగర్‌నగర్ : భీమిలి నియోజక వర్గం - మధురవాడ జోన్ 8వ వార్డు వరహగిరి నగర్, బిసి కోలనీ, ఎస్సి కోలనీ, దుర్గా నగర్, ముభారక్ కోలనీ, ఎంకే గోల్డ్, రుషికొండ బీచ్ షాపులు వద్ద శనివారం సాయంత్రం వైసీపీ నేతలు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. భీమిలి వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాస రావు ముఖ్య అతిథిగా వార్డు నాయకులు ఆధ్వర్యంలో 8వ వార్డు లో 41వ రోజు ఎన్నికల ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అవంతి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలనకు వైసిపి ప్రభుత్వంలో జగనన్న అందించిన పాలనకు మధ్య వ్యత్యాసం ప్రజలైన మీకే బాగా తెలుసునని,గత ప్రభుత్వాలు పాలన మాదిరిగా వైసిపి పాలనలో లంచాలు లేవు, దళారి వ్యవస్థ లేదు, ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లేదు, నాయకులు పథకాలు అమలు కానీయకుండా అడ్డుకునే పరిస్థితి లేదు,అర్హత ఉంటె చాలు కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు అక్కడ కూర్చొని బటన్ నొక్కితే నేరుగా మీ ఖాతాల్లో కే డబ్బులు జమ అవుతున్నాయి.తొలి కోడి కూయక మునుపే మీ గడప దగ్గరకు వాలంటీర్లు వచ్చి తలుపు తట్టి చిరునవ్వుతో ఠంచన్‌గా పెన్షన్లుతో పాటు మీ పథకాలు అందించడం జరుగుతుంది. రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా మళ్ళీ జగనన్న వస్తేనే మీకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనతో పాటు మరింత సుపరిపాలన అందించడం జరుగుతుంది.లేదంటే గతంలో మాదిరిగా కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి లంచాలు ఇవ్వడం ఇలా ప్రతీది నరకం చూడటమే కనుక మీకు అన్నం పెట్టె వారు కావాలో సున్నం పెట్టే వారు కావాలో మీకు మీరుగా ఆలోచించుకొని భీమిలీ లో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి నన్ను మూడోసారి ముచ్చటగా యంయల్ఏ గా విశాఖ జిల్లా యంపి అభ్యర్థి బొత్సా ఝాన్సీ ని అఖండ మెజారిటీతో గెలుపించాలని గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో 8వ వార్డు కార్పొరేటర్ అప్పారావు, సీనియర్ నేత చెన్నా దాస్, వైసిపి శ్రేణులు - ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు - సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జనసేన పార్టీలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు చేరిక

విశాలాంధ్ర - యలమంచిలి : మండలంలోని రేగుపాలెం గ్రామం చెందిన రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు మళ్ళీ పార్టీ కృష్ణంరాజు, షేక్ అన్సర్ వల్లి లు ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వీరందరికీ జనసేన పార్టీ కండువావేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికలలో కూటమి అభ్యర్థులు సుందరపు విజయ్ కుమార్, సీఎం రమేష్ ల విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి గ్రామీణ అధ్యక్షులు అన్నం బాబ్జి, జనసేన నాయకులు ఏ రాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

పీఓలు, ఏపీఓలకు రెండు రోజులపాటు ఎన్నికలపై శిక్షణ



విశాలాంధ్ర - యలమంచిలి : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎన్నికలను నిర్వహించేందుకు ముందుగానే పీఓలు, ఏపీఓలకు వి వి ఎం లపై అవగాహన కల్పించేందుకు శనివారం యలమంచిలి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ మనోరమ ఆధ్వర్యంలో వివిఎంల అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా యలమంచిలి మండలం ఎలక్షన్ అధికారులకు రెండు రోజులపాటు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శిక్షణా తరగతులు ఏర్పాటు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక తాసిల్దార్ అప్పరాజు, ఎంపీడీవో సీనియర్ అధికారులు బూతు లెవెల్ అధికారులకు ఎన్నికలపై శిక్షణ కార్యక్రమంలో అవగాహన కల్పించారు.

ఆల్ ఫ్రీ బాబులు వస్తున్నారు జాగ్రత్త : ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : గతంలో ఇచ్చిన హామీలనే అమలు చేయలేక ఐదేళ్లపాటు ప్రజలను వంచించి ఇప్పుడు కొత్తగా ఏదో ఉద్ధరిస్తామంటూ మన ముందుకు వస్తున్న వారికి బుద్ధి చెప్పాలని విశాఖపట్నం పార్లమెంటు అభ్యర్థి శ్రీమతి బొత్స ఝాన్సీ అన్నారు. ఎక్కడెక్కడ అంశాలను కాపీ కొట్టి ఆల్ ఫ్రీ బాబుగా గుర్తింపు పొందిన వాళ్లు మళ్ళీ మన ముందుకు వస్తున్నారని వారి మాయలో పడవద్దని ఆమె హెచ్చరించారు. తూర్పు నియోజకవర్గం లోని వెంకోజీ పాలెం సిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో శనివారం జరిగిన క్రైస్తవ ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. మన ఓటు చాలా విలువైనదని గతంలో దాని సద్వినియోగ పరుచుకుని జగన్మోహన్ రెడ్డి గారి పాలన తెచ్చుకున్నా మని, ఇప్పుడు కూడా అదే విధంగా వ్యవహరించి అందరి సంక్షేమం కాంక్షించే జగనన్న పాలననే తెచ్చుకుందాం అని అన్నారు. విశాఖ పరిపాలన రాజధాని అయితే ఉత్తరాంధ్ర వెనుక బాటు తనం దూరమవుతుందని, అది సాకారం కావాలంటే ఇక్కడే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తాను అన్న జగన్మోహన్ రెడ్డి గారికి మనమంతా అండగా ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. పార్లమెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు, తూర్పు నియోజక వర్గం అసెంబ్లీ అభ్యర్థి ఎంవివి సత్యనారాయణకు ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఆత్మీయ కలయిక సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.